# సర్వోన్నత న్యాయస్థాన నివేదికలు

## మఖన్ లాల్

## వర్సెస్

## ఆశార్ఫీ లాల్ మరియు ఇతరులు

## మార్చి 25, 1997.

## (శ్రీ కె. రామస్వామి, శ్రీ డి.పి. వాధ్వా న్యాయమూర్తులు)

**పౌర వ్యాజ్య పరిష్కార సంహిత, 1908.**

విభాగము-100-రెండవ విజ్ఞాపన – వాస్తవానికి సంబంధించిన ఏకస్తమైన నిర్ణయాలు – కలుగ చేసుకొనుట గూర్చి – కుటుంబ సభ్యుల మధ్య స్వాధీనత, నిషేధాజ్ఞలు మరియు నష్ట పరిహారముల కొరకు దావా – ప్రతివాది ఆ ఇంటిలో కొంత భాగాన్ని ఉపయోగించుకొనుటకు అధికారము పొంది ఉన్నారని మరియు అట్టి అధికారాన్ని వెనుకకు తీసుకున్న పర్యంతము అతను దాని అనుభవములో ఉండటానికి ఎలాంటి హక్కు లేదన్నది వాది యొక్క దావా – అట్టి గృహ నిర్మాణము కొరకు తాము సగము ద్రవ్యాన్ని విరాళంగా ఇచ్చినామని మరియు 1957 వ సంవత్సరము నందు వారి యొక్క ఆ పేర్ల పైకి సంయుక్తంగా మార్చబడిందన్నది ప్రతివాదుల వాదన ప్రథమ విచారణ న్యాయస్థానము మరియు మొదటి విజ్ఞాపన న్యాయస్థానము మౌఖిక మరియు సాక్ష్యానికి ఆధారమైన పత్రాలను పరిశీలించిన అనంతరము అట్టి దావాను కొట్టి వేసింది. ఉన్నత న్యాయస్థానము, రెండవ విజ్ఞాపన యందు వాస్తవాలను విశదీకరించే ప్రశ్నలను పరిశీలించి వాదులకు వ్యతిరేకముగా తన యొక్క

తీర్మానాలను వాదులకు వ్యతిరేకముగా నిర్ణయించి, అట్టి డిక్రీని తిప్పివేసింది. తీర్పు – ప్రథమ విచారణ న్యాయస్థానము మరియు మొదటి విజ్ఞాపన న్యాయస్థానము తన ముందు గల సాక్ష్యాన్ని మెచ్చుకున్న అనంతరము వాస్తవాలను గూర్చి ఒక అభిప్రాయానికి వచ్చిందని దాన్ని ఊహా జనితమైనదని నిర్దారించలేమని లేదా అవి ముఖ్యమైన సాక్ష్యాలను పట్టించుకోలేదని చెప్పలేమని పేర్కొన్నది. ఇట్టి సందర్భాలల్లో, వాస్తవాలను గూర్చిన ఏకాగ్రస్తమైన నిర్ణయాల యందు ఉన్నత న్యాయస్థానము కలుగచేసుకొని తప్పిదము చేసిందని అభిప్రాయపడింది. ఉన్నత న్యాయస్థానము యొక్క తీర్పును కొట్టి వేసి మొదటి విచారణ మరియు మొదటి విజ్ఞాపన న్యాయస్థానముల యొక్క తీర్పులను ధృడీకరించింది.

పౌర విజ్ఞాపన అధికార పరిధి.

పౌర విజ్ఞాపన నెం. 2594/1997

అలహాబాదు ఉన్నత న్యాయస్థానము తన S.A. No.1407 ఆఫ్ 1990 నందు 09-07-1996 నాడు, వెలువరించిన తీర్పు నుండి, విజ్ఞాపన.

విజ్ఞాపనదారులకు : శ్రీ అరవింద్ మినోచ

ప్రతివాదులకు : శ్రీ B.D. అగర్వాల్ శిరీష్ మిశ్రా

న్యాయస్థానము ఈ క్రింది తీర్పును వెలువరించింది.

సెలవు అనుమతించబడింది.

1 వ మరియు 2 వ ప్రతివాదులు, ఇచ్చటి విజ్ఞాపనదారుడు మరియు లాంఛనప్రాయుడైన మూడవ ప్రతివాది పైన వారు బైజ్నాథ్ యొక్క గృహము నందు కొంత భాగమును ఉపయోగించుటకు అధికారము పొంది ఉన్నారనియు మరియు అట్టి అధికారమును తిరిగి తీసివేసిన తరువాత ప్రతివాదులు దాని యొక్క అనుభవములో కొనసాగుటకు వీలు లేదనియు, అందువలన స్వాధీనత కొరకు, శాశ్వత నిషేధాజ్ఞల కొరకు మరియు నష్ట పరిహారము ఇప్పించుటకు దావాను నివేదించినారు. కానీ, విజ్ఞాపనదారుడు, అట్టి గృహనిర్మాణ సమయమునందు సగము మొత్తము బైజ్నాథ్ కు విరాళంగా ఇచ్చినాడనియు మరియు అప్పటి నుండి తాను అందు నివాసముంటున్నానని వాదించినాడు. 1957 వ సంవత్సరము నందు తన యొక్క మరియు బైజ్నాథ్ యొక్క పేరు మీద సంయుక్తముగా పేరు మార్పిడి జరిగినదనియు, అందువలన, అట్లు కోరిన నిషేధాజ్ఞాలను అనుమతించుటకు వీలులేదని తెలిపినాడు. విచారణ మరియు మొదటి విజ్ఞాపన న్యాయస్థానము రెండు కూడా ప్రతివాదుల యొక్క దావాను అప్రమాణికమని తెలిపి అట్టి దావాను కొట్టివేసినాయి. కానీ రెండవ విజ్ఞాపన దావా యందు ఉన్నత న్యాయస్థానము యొక్క ఏకసభ్య ధర్మాసనము తన యొక్క పరిశీలన కొరకు రెండు ప్రశ్నలను లేవనెత్తింది.

1. గృహ నిర్మాణ సమయము నందు కొంత మొత్తాన్ని విరాళముగా ఇచ్చినంత మాత్రమున విజ్ఞాపన దారుడు వివాదాస్పదమైన గృహము నందు తనకు భాగమును కొనగలడా?

2. తన ముందు గల మౌఖిక మరియు సాక్ష్యానికి ఆధారమైన పత్రాలను పూర్తిగా విస్మరించి పూర్తిగా సరియైన రీతిలో చదువనందు వలన ఈ క్రింది రెండు న్యాయస్థానము రెండు అలాంటి తీర్పును ప్రకటించ వలసి వచ్చినాయా? పైన తెలిపిన ప్రశ్నలను రూపొందించినదానికి అనుగుణంగా, విద్యాంసుడైన న్యాయమూర్తి, తానే మొదటి విజ్ఞాపక న్యాయస్థానముగా భావించి, వాస్తవాలకు అనుగుణమైన ప్రశ్నలను పరిశీలించి, విజ్ఞాపన దారునికి వ్యతిరేకముగా తన యొక్క నిర్ణయాలను నమోదు చేసినాడు. ఆ విధంగా తాను మొదటి విచారణ న్యాయస్థానము మరియు మొదటి విజ్ఞాపన న్యాయస్థానము యొక్క డిక్రీలను త్రిప్పి కొట్టినాడు.

సాక్ష్యాలను ఆధారమైన పత్రాలకు ఆధారంగా, వేటిద్వారానైతే గృహము పేరు మార్పిడి జరిగింది, మరియు అతను 1957 సంవత్సరము నుండి, బైజ్యనాధ్ జీవిత కాలమందు, అప్పుడు దానికి ఎలాంటి అభ్యంతరము తెలుపలేదని, తన యొక్క గృహమునందుగల భాగానికి ఎలాంటి అభ్యంతరము తెలుపలేదని, తాను గృహము యొక్క స్వాధీనతను అనుభవించానని, పై విధంగా ప్రతివాదులతో సాక్ష్యాలను నివేదించినప్పటికి కూడ, ఉన్నత న్యాయస్థానము యొక్క అభిప్రాయము తప్పిదమని విజ్ఞాపక దారుని యొక్క న్యాయవాది వాదించినారు. ముఖ్యమైన సాక్ష్యాధారులను పరిగణలోకి తీసుకోకుండా, నిర్లక్ష్యము చేసినారని మరియు క్రింది న్యాయస్థానమున సాక్ష్యాలను సరియైన రీతిలో మెచ్చుకొనలేదని, మరియు అందువలన ప్రతివాది తన యొక్క దావాను

సరియైన రీతిలో నివేదించలేదన్న ఉన్నత న్యాయస్థానము యొక్క అభిప్రాయాము సరియైనది కాదని నివేదించినాడు.

ప్రతివాదులు/వాదుల తరపున రామ్ ప్యారి, ఇచ్చటి కక్షిదారుల యొక్క తల్లి యొక్క సాక్ష్యాన్ని సరియైన రీతిలో పరిగణలోనికి తీసుకోనలేదని వాదించినారు. ఈ ఆస్తి ఏ విధంగా అనుభవించబడిందో తెలియచేయడానికి ఆమె యొక్క సాక్ష్యమే సరియైనది. అయినప్పటికి, అది సరియైన రీతిలో పరిశీలించలేదని వాదించినారు. ఊహల పై ఆధారపడి మొదటి విచారణ మరియు మొదటి విజ్ఞాపన న్యాయస్థానాలు తప్పుడు నిర్ణయము తీసుకున్నారని నివేదించారు. కాబట్టి అది శాసన ప్రకారము ధ్రువపరుచుటకు వీలుకాని తప్పిదమని దానిని ఉన్నత న్యాయస్థానము సరి చేసిందని తెలిపినారు.

ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరము, ఇప్పుడు మా ముందు పరిశీలనకు ఉన్న ప్రశ్న ఏమంటే విచారణ మరియు మొదటి విజ్ఞాపన న్యాయస్థానము చేసిన వాస్తవాన్ని గురించిన ఉమ్మడి ఒకే రకమైన తీర్మానములో ఉన్నత న్యాయస్థానము కలుగ చేసుకోని, అట్టి ఏక రీతి నిర్ణయాన్ని భాగం కలిగించడము సరియైనదేనా అని మొదటి విజ్ఞాపన న్యాయస్థానము నందే ముఖ్యమైన సాక్ష్యాధారమైన పత్రములు నివేదించినారన్న మాట వివాదములో లేదు. అలాగనే బైజ్యనాథ్ జీవిత కాలమందు పేరు మార్పిడి కార్యవర్తనములు పురపాలక సంఘమునందు జరిగినవని మరియు ఆస్తి బైజ్యనాథ్ మరియు అప్పీలుదారుని పేరు పై పేరు మార్పు

జరిగిందన్నా విషయం కూడా వివాదములో లేదు, బైజ్యనాథ్ జీవిత కాలమునందు ఆస్తిలో సగము హక్కు మరియు నివాసము హక్కు కొనసాగాలనే వాదనను బైజ్యనాథ్ ఎప్పుడు వ్యతిరేకించలేదు. ఇచ్చట వాస్తవమేమిటంటే ఇక్కడ అప్పిలెంటు రామ్ ప్యారికి ఆమె మొదటి భర్త ద్వార సంతానము మరియు ప్రతివాదులందరు బైజ్యనాథ్ ద్వారా తన రెండవ వివాహము అనంతరము కలిగిన సంతానము. ఇచ్చట కక్షిదారులు అందరూ కూడా దగ్గరి బందువులు అయినందు వలన మరియు వారందరూ ఉమ్మడిగా 1957 వరకు కలసి ఉన్నందు వలన, బైజ్యనాథ్ వారినందరిని బైజ్యనాథ్ కుటుంబంగా పరిగణించాడన్నది స్పష్టము మరియు బైజ్యనాథ్ వారి అందరిని కుటుంబ సభ్యులుగా పరిగణిస్తూ స్వాధీనములో ఉంచుకున్నాడు అన్న మాట ప్రతిఘటించలేనిది. ఈ పరిస్థితులందు వారి పై నిషేదాజ్ఞల కొరకు దావా చట్ట ప్రకారము సమ్మతి కాదు. మొదటి విచారణ న్యాయస్థానము మరియు మొదటి విజ్ఞాపన న్యాయస్థానము సాక్ష్యాలను పరిశీలించిన అనంతరము మరియు అట్టి సాక్ష్యాలను ప్రశంసించి వాస్తవాలను గూర్చి నిర్ణయాన్ని గైకొన్నది.

అట్టి నిర్ణయాలను ఊహాజనితాలుగా సంబోదించలేదు మరియు అవి అన్నియు ముఖ్యమైన సాక్ష్యాలను నిర్లక్ష్యము చేసినవని చెప్పలేము. ఈ పరిస్థితులందు, క్రింది న్యాయస్థానము యొక్క ఒకే రకమైన నిర్ణయము నందు కలుగ చేసుకొనుట తప్పు.

ఈ విజ్ఞాపన ఈ విధంగా అనుమతించబడింది. ఉన్నత న్యాయస్థానము యొక్క తీర్పు కొట్టివేయబడింది మరియు

విచారణ న్యాయస్థానము మరియు మొదటి విజ్ఞాపన న్యాయస్థానము యొక్క తీర్పులు ధృవీకరించబడినవి.

ఈ విజ్ఞాపన అనుమతించబడింది.